ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.12.2024 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని గిరిజనుల సర్వతోముఖాభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు.
2. 2025 నాటికి దేశాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడంలో క్షయ నిర్మూలన కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు.
3. ప్రసార భారతికి చెందిన వేవ్ ఓటిటి ప్లాట్ ఫామ్ కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తుందని ప్రసార భారతి ఛైర్మన్, నవనీత్ సెహగల్ అన్నారు.
4. బార్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో ఈ వేళ 2వ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండవ ఇన్నింగ్స్ లో ఐదు వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది.

..................................................

**REV - PRESIDENT ODISHA**

ఉత్తర ఒడిశాలో కేందుఝార్, మయూర్ భంజ్ జిల్లాలను కలుపుతూ 6,294 కోట్ల రూపాయల విలువైన మూడు రైల్వే ప్రాజెక్టులతో సహా పలు ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు శంకుస్థాపన చేశారు. రాష్ట్రపతి తన సొంత జిల్లా మయూర్ భంజ్ లో గిరిజన పరిశోధన అభివృద్ధి కేంద్రం, 52.4 కోట్ల రూపాయల విలువైన 100 పడకల ఆసుపత్రితో పాటు, రాయ్ రంగ్పూర్ వద్ద దండ్ బోస్ airstrip ను అప్గ్రేడ్ చేయడానికి ఒక అభివృద్ధి ప్రాజెక్టును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ... దేశంలోని

గిరిజనుల సర్వతోముఖాభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. కొత్త రైలు మార్గాలు ఈ ప్రాంతంలో కనెక్టివిటీని పెంచడంతోపాటు ఆర్థిక వృద్ధిని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ద్రౌపది ముర్ము అన్నారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల సమావేశంలో కేబినెట్ కమిటీ ఇటీవలే రైలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, తదితరులు పాల్గొన్నారు. NSD

**RAJNATH - ARMED FORCES FLAG DAY**

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు భారత సాయుధ బలగాల ధైర్యం, పరాక్రమం, ధైర్యసాహసాలు, త్యాగాలకు నివాళులర్పించారు. ఈ దినోత్సవం భారత సాయుధ బలగాల ధైర్యాన్ని, వారి సహాయాన్ని గుర్తుచేసుకునే రోజు అని మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. మన దేశానికి భద్రత కల్పించడంలో కీలకపాత్ర పోషించినందుకు భారత సైనికులను ఆయన కొనియాడారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ ఉదారంగా సహకరించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. కాగా, దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, 1949 నుండి డిసెంబర్ 7వ తేదీని సాయుధ దళాల పతాక దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

NSD

**PM ARMED FORCES FLAG DAY**

సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాహసవంతులైన భారత సైనికుల పరాక్రమం, సంకల్పం, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి, భారత సైనికుల ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని, వారి అత్యున్నత త్యాగం ముందు వినమ్రంగా తల వంచడం తప్ప మనమేం చేయగలం అని తన సందేశంలో పేర్కొన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా విరాళం అందించాలని కూడా ప్రధానమంత్రి కోరారు.

NSD

**NADDA - TB ERADICATION**

క్షయ రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ఈరోజు అన్నారు. దేశవ్యాప్తంగా 100 రోజుల క్షయ నిర్మూలన ప్రచార కార్యక్రమాన్ని పంచకులలో ప్రారంభించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, 2025 నాటికి దేశాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడంలో క్షయ నిర్మూలన కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. దేశంలో క్షయ వ్యాధిని తొలగించడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని, వ్యూహాలు మారాయని ఆయన పేర్కొన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు ఆయుష్మాన్ భారత్- ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలను పొందుతున్నారని, వారికి నెలకు 1000 రూపాయలు ఇస్తున్నట్లు కూడా జేపీ నడ్డా తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఆరోగ్య మంత్రి కుమారి ఆర్తి సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు. 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 347 జిల్లాల్లో ఈ ప్రచారం ప్రారంభం కాగా, క్షయ వ్యాధి కేసులను గుర్తించడం, చికిత్సలో జాప్యాన్ని తగ్గించడం, చికిత్స ఫలితాలను మెరుగుపరచడం, ముఖ్యంగా అధిక-రిస్క్ సమూహాలపై దృష్టి పెట్టడాన్ని ఈ ప్రచారం లక్ష్యంగా పెట్టుకుంది.

NSD

**PM TB**

అధిక క్షయ వ్యాధి కేసులున్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి 100 రోజుల ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించడంతో దేశంలో క్షయ వ్యాధి పై పోరాటం మరింత బలపడిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు రెట్టింపు మద్దతు, జన్ భాగీదారి, కొత్త ఔషధాలు, సాంకేతికత వినియోగం, మెరుగైన రోగనిర్ధారణ సాధనాలతో మన దేశం క్షయ వ్యాధితో బహుముఖంగా పోరాడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమా వేదికగా పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ తమవంతు కృషి చేయాలని దేశ ప్రజలకు ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు.

NSD

**GUJARAT VISIT - PB CHAIRMAN**

ప్రసార భారతికి చెందిన వేవ్ ఓటిటి ప్లాట్ ఫామ్ కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తుందని, అలాగే పబ్లిక్ బ్రాడ్కాస్టర్ ను ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేయడానికి తోడ్పడుతుందని ప్రసార భారతి ఛైర్మన్, నవనీత్ సెహగల్ అన్నారు. ఈరోజు అహ్మదాబాద్లోని దూరదర్శన్ ని సందర్శించిన సందర్భంగా నవనీత్ సెహగల్ మాట్లాడుతూ... వేవ్ OTT platform కొత్త కంటెంట్ ను అందించడమే కాకుండా, వీక్షకులకు ప్రముఖ కార్యక్రమాలను వీక్షించే అవకాశాన్ని కూడా దూరదర్శన్ కల్పిస్తుందని ఆయన తెలిపారు.

NSD

**PRACHAR SABHA TN**

హిందీ భాష అందరినీ కలిపే భాష అని, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ భావనలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ 83వ స్నాతకోత్సవంలో ప్రారంభోపన్యాసం చేస్తూ, ఆయన మహాత్మాగాంధీ ఆలోచనలతో దక్షిణ భారత హిందీ ప్రచార సభ పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్, విశారద్ పరీక్షల్లో 8 వేల మంది విద్యార్థులకు మంత్రి డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన పరీక్షల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేసిన అనంతరం తమిళ భాషాభివృద్ధికి కృషి చేసిన సి.సుబ్రహ్మణ్యంను మంత్రి సత్కరించారు. కాగా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల అభివృద్ధికి కృషి చేసిన పండితులకు కేంద్ర మంత్రి అవార్డులు, పతకాలను అందజేశారు.

NSD

**JAISHANKAR - QATAR**

ఈరోజు ఖతార్ లో ప్రారంభమైన దోహా ఫోరమ్ 2024లో జరిగిన చర్చా కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయశంకర్ భారతీయ ప్రయోజనాలపై ప్రాంతీయ అస్థిరత విస్తృత ప్రభావాలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఖతార్ ప్రధాని, నార్వే విదేశాంగ మంత్రితో కలిసి "కొత్త యుగంలో సంఘర్షణ మధ్యవర్తిత్వం"

ప్యానెల్లో జైశంకర్ మాట్లాడుతూ, సుదూర వైరుధ్యాలు భారతదేశ  ఆర్థిక, భద్రతా ప్రయోజనాలను నేరుగా ఎలా ప్రభావితం చేస్తాయో ఉద్ఘాటించారు. 80 బిలియన్ డాలర్ల విలువైన ద్వైపాక్షిక వాణిజ్యంతో మధ్యధరా దేశాలలో సుమారు అర మిలియన్ భారతీయులు నివసిస్తున్నారని, గల్ఫ్ ప్రాంతం 10 మిలియన్ల భారతీయులకు ఆతిథ్యం ఇస్తుందని, డాక్టర్ ఎస్ జై శంకర్ వివరించారు.

NSD

## CRICKET-IND VS AUS

బార్డర్ గవాస్కర్ ట్రాఫిక్ కోసం భారత ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో ఈ వేళ 2వ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండవ ఇన్నింగ్స్ లో ఐదు వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. ఆడిలైట్ ఓవల్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్లో భారత జట్టు ఆస్ట్రేలియాతో ప్రస్తుతం 29 పరుగులు వెనుకబడి ఉంది. రిషబ్ పంత్ నితీష్ రెడ్డి ఆట ముగిసే సమయానికి బ్యాటింగ్ చేస్తున్నారు. అంతకుముందు ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్ లో 337 పరుగులకు ఆల్ అవుట్ అయింది. Travis head 141 బంతుల్లో 140 పరుగులు చేయడం ఈ మ్యాచ్లో విశేషం. మొహమ్మద్ సిరాజ్ జస్ప్రీత్ బూమ్రా చెరో నాలుగు టికెట్లు తీసుకున్నారు. ఐదు మ్యాచ్ లో ఈ సిరీస్ లో భారత్ మొదటి మ్యాచ్లో ఘనవిజయంతో ఆధిక్యంలో ఉంది.

NSD

## ED RAIDS

ముంబై, అహ్మదాబాద్లోని ఏడు ప్రదేశాలలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, ఈరోజు జరిపిన దాడుల్లో 13.5 కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, నాసిక్ మర్చంట్ కోఆపరేటివ్ బ్యాంకుల్లోని ఖాతాల నుంచి డెబిట్ లావాదేవీలపై జరిపిన విచారణలో, వివిధ కంపెనీలకు వందల కోట్ల విలువైన బదిలీలు జరిగినట్లు తేలింది. అదేవిధంగా, నకిలీ సంస్థల ఖాతాల నుండి గణనీయమైన మొత్తాన్ని విత్ డ్రా చేసి,  ముంబై, అహ్మదాబాద్, సూరత్ లోని హవాలా ఆపరేటర్లకు మళ్లించినట్లు తేలిందని ED తెలిపింది. అంతకుముందు,

నవంబర్ లో ఈ కేసుకు సంబంధించిన నాసిక్ మర్చంట్ కోఆపరేటివ్ బ్యాంక్ మాలెగావ్ శాఖపై ఎన్ఫోర్స్మెంట్ directorate దాడులు జరిపింది.

NSD

**KISHAN REDDY:**

టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో క్షయ నిర్మూలన ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు హైదరాబాద్ ఎర్రగడ్డలోని క్షయ ఆసుపత్రిలో ఈరోజు ప్రారంభించింది. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని జాతీయ లక్ష్యం దిశగా ఒక ముందడుగు అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఎన్డీఏ ప్రభుత్వం టిబి నిర్మూలనకు పూర్తిగా కట్టుబడి ఉందని దేశవ్యాప్తంగా 22 వేల కోట్ల రూపాయలు ఖర్చుతో వివిధ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన చెప్పారు.

PN

**NAVODAYA:**

కేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల సంఘం నిన్న ఆమోదించిన 28 నవోదయ విద్యాలయాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు నవోదయ విద్యాలయాలను కేటాయించారు.

PTC

**PM- TB:** Prime Minister Narendra Modi has said that the country's fight against TB has got stronger with the launch of a special 100-day campaign with a focus on the high-burden TB districts. In a social media post, Mr. Modi said that India is fighting TB in a multi-pronged manner with doubling support to patients, jan bhagidari, newer drugs, the use of technology, and better diagnostic tools. He appealed to all to come together and do their bit to eliminate TB.

**NADDA-TB ERADICATION:** Union Health and Family Welfare Minister J.P. Nadda today said that no stone will be left unturned to achieve the target of a TB-free India. Addressing an event after launching the nationwide 100-day TB eradication campaign from Panchkula, he said the TB eradication program will prove to be a milestone in making the country tuberculosis-free by 2025. The Union Minister said that strategies have